



**సి. వెంకటకృష్ణ**

# స్నేహహేతి

అది మెరీనా బీచ్.

ఆదివారం కాబోలు, జనసమ్మర్దం అధికంగా ఉంది. ఆకాశం నిర్మలంగా ఉంది. భానుడు మెల్లమెల్లగా కదలి గర్భంలోకి ప్రవేశిస్తున్నాడు.

మీనాక్షి నుదుటి మీద ముంగురులు రెపరెపలాడుతున్నాయ్. తన పక్కనే కూర్చున్న శ్రీకాంత్, తనని పలుకరించి మాట్లాడాలని ప్రయత్నిస్తున్నాడని మీనాక్షి గ్రహించింది. తను కూడా మొహమాటం లేకుండా శ్రీకాంత్‌తో మాట్లాడాలని నిర్ణయించుకొంది.

మీనాక్షి అందంగా ఉంటుంది. ఒకసారి ఆమెను చూచినవాడు, ఆమెను మరోసారి చూడాలని అనుకొంటాడు. అలా చూచినా తప్పు లేదుగా? శ్రీకాంత్, మీనాక్షిని చూసి బ్లూ కలర్ శారీ కన్నా గోధుమ రంగు శారీ, ఇంకా బావుండేదేమో అనుకున్నాడు. పచ్చని శరీర ఛాయకి 'సిల్కు' కలర్ కూడా బావుంటుంది అని అనుకొంటూ ఉండగా, మీనాక్షి తలెత్తి సూటిగా శ్రీకాంత్ కళ్లలోకి చూస్తూ, "ఏమిటి? ఏదో చెప్పాలని ఆలోచిస్తూ చెప్పవేం?" అంది.

"ఏం లేదు... నిన్నో విషయం అడగనా?"

"మొహమాటం ఎందుకు? సూటిగా అడుగు" అన్నాడు, మీనాక్షిని చిలిపిగా చూస్తూ.

మంచి అవకాశం దొరికింది. అడక్కపోవటం పొరపాటు అవుతుందని, చిన్న పెదవుల్ని చిన్నగా విప్పి నాజూగ్గా అంది, "ఇవ్వాళ పొద్దున మదురై నుండి నాన్నగారు జాబు రాశారు" శ్రీకాంత్‌ని పరిశీలనగా చూస్తూ. శ్రీకాంత్ ఎటువంటి ఆశ్చర్యం వ్యక్తం చెయ్యకుండా, "ఓ...మన పెళ్లి విషయం గురించేగా?" అన్నాడు.

అవునన్నట్లు తల ఊపింది మీనాక్షి, శ్రీకాంత్ నుండి సమాధానం ఆశిస్తూ.

శ్రీకాంత్ నవ్వుతూ, ప్యాంట్ జేబు లోంచి సిగిరెట్టు తీసి, వెలిగించి, పొగ వదుల్తూ, "నాన్నగారికి టెన్షన్ పెరుగుతున్నట్లు వుంది" అన్నాడు.

"అవును-టెన్షన్ కాక మరేం ఉంటుంది? మన ఇద్దరికీ పరిచయం అయి సంవత్సరం కాబోతోందిట. ఏ కారణాలూ లేక, మన వివాహం ఇంకా కాకపోవటానికి కారణాలు అడుగుతే ఏం చెప్పాలి? నా చెల్లెలు సుజాత వివాహం కూడా చెయ్యాలి. నా వివాహం అయ్యేంత వరకు సుజా పెళ్లి చెయ్యరు!" అంది మీనా, గాలికి చెదురుతున్న చీరె కొంగు దగ్గరికి తీసికొంటూ.

మీనాక్షి చెప్పింది ఆకళింపు చేసుకోవడానికి శ్రీకాంత్‌కి శ్రమ పడవలసిన అవసరం లేక పోయినా, చాలా సున్నితంగా చెప్పదలచి

నెమ్మదిగానే అన్నాడు నవ్వుతూ, "మీనా మీ నాన్నగారు రాయటంలో తప్పేమీ లేదు. టెన్షన్ పడటం కూడా సహజం. కాని ఇది ఎవరి చేతిలో లేని పరిస్థితి. నాకు మా విశాఖలో కొన్ని సమస్యలున్నాయి. వినే స్వయంగా పరిష్కరించాల్సింది. మా ఊళ్లో మా అమ్మా, నాన్న వార్ధక్యంలో ఉన్నారు. వాళ్ల సంగతి కూడా ఆలోచించాలి. మూడు నెలల్లో అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయి-నువ్వు సహకరిస్తే" అన్నాడు ఎంతో బాధ్యతగా.

మీనాక్షి హృదయం ద్రవించింది. ఈ రోజుల్లో కూడా తల్లిదండ్రుల్ని పట్టించుకోవటం ఆశ్చర్యం కదూ అని అనుకొంది. మీనాక్షి నేత్రాలు తడిబడ్డాయ్. శ్రీకాంత్ మనస్సును బాధపెట్టినందుకు విచారించింది.

భానుడు ఇల్లు చేరుకొన్నాడు. చంద్రుడు తన సంతానంతో ఆకసంలో విహరించటానికి వచ్చాడు.

జనసంచారం పల్చపడసాగింది. మీనాక్షి అటూ ఇటూ చూసింది. అంతా చీకటిగా ఉంది. శ్రీకాంత్, చనువుగా మీనాక్షి అరచేయి తన చేతుల్లోకి తీసుకొన్నాడు. చేతుల్లోకి చేతులు తీసుకొని నొక్కినప్పుడు. ఆ స్పర్శ చాలా హాయిగా అనిర్వచనీయమైన ఆనందాన్ని కలిగించింది. శ్రీకాంత్, మరింత దగ్గరికి జరిగి మీనాక్షి మొహంలోకి మొహం పెట్టి చెక్కిళ్లను అకస్మాత్తుగా ముద్దుపెట్టుకున్నాడు. మీనాక్షి చివాలున వెనక్కి జరిగింది.

"సారీ శ్రీకాంత్, మనమింకా మూడు నెలలు వెయిట్ చెయ్యాలి. అంత వరకు ఫ్రెండ్స్‌గా ఉండాలి" అంది మీనాక్షి గలగలా నవ్వుతూ.

శ్రీకాంత్ కూడా పకపకా నవ్వుతూ "ఓకే మీనా, నీ ఇష్టప్రకారం కానీ. అంత వరకు వెయిట్ చేస్తాను" అని అంటూ, "మీనా మరో విషయం, రెండు-మూడు రోజుల్లో విశాఖ వెళ్లి రెండు రోజుల్లో తిరిగివస్తాను" అన్నాడు కర్చీఫ్‌తో మొహం తుడుచుకొంటూ.

"మళ్లీ కలవటం ఎప్పుడు?

"ఎల్లుండి మీ ఆఫీసుకి వస్తాగా!" అన్నాడు.

ఇద్దరూ లేచి, బట్టలకు అంటిన ఇసుక దులుపుకొని ఇళ్లకి దారి తీశారు.

**ఆంధ్రప్రభ ఆదివారం అనుబంధం-ఎ.వి.కె.ఎఫ్. (అమెరికా) కలిసి నిర్వహించిన దీపావళి కథల పోటీలో సాధారణప్రచురణకు స్వీకరించిన కథ**

**000**

అణ్ణాశాలైలో, స్పెన్సర్ బిల్డింగ్ పక్కనే ఉన్న నాలుగు అంతస్థుల బిల్డింగ్‌లో మీనాక్షి ఆఫీసు. అందులో అసిస్టెంట్ మేనేజరుగా పని చేస్తూన్నది. మేనేజ్‌మెంట్ కోర్సుల్లో బాగా రాణించటం చేత ఉద్యోగప్రయత్నంలో అధికంగా కష్టపడవలసిన అవసరం లేక పోయింది.

మేనేజర్ గదిలో ఎవరో ఉన్నారు రెండు నిమిషాలు వెయిట్ చెయ్యండి అని చెప్పటంతో, వనజ మెమో బుక్ చేతిలో పట్టుకొని రిసెప్షన్ హాల్లో కూర్చున్నది.

అయిదు నిమిషాల తరువాత శ్రీకాంత్ తలుపు తెరుచుకొని బైటకు వచ్చినప్పుడు వనజ, శ్రీకాంత్‌ని నిశితంగా చూసింది. మీనాక్షి చెప్పే శ్రీకాంత్ ఇతడేనేమో అని అనుమానం కలిగింది వనజ. మేనేజర్ కుర్చీలో కూర్చోబోతూ. "మేడమ్. అతను మీరు చెప్పిన శ్రీకాంత్ గారా?" అని అడిగింది

"అవును, ఇతను నీకు తెలుసా?

"లేదు, గెస్ చేశాను."

"చాలా కరెక్ట్. అన్నట్లు మీ ఊరు కూడా వైజాగ్ కదూ?"

"మాది హైద్రాబాదు. వైజాగ్‌లో మా అన్నయ్య ఉద్యోగం చేస్తున్నాడు. అందుకే తరచు అక్కడికి వెళ్లుతూ ఉంటాను."

చప్రాసీ-మీనాక్షికి ఇష్టమైన బ్రూ కాఫీ తెచ్చి, చెరోటి ఇచ్చాడు.

"మీరు వైజాగ్‌లో ఎక్కడ ఉంటారు? ' అని అడిగింది మీనాక్షి.

"మేము ఉండేది మహారాణీపేటలో."

"అలాగా. శ్రీకాంత్ ఎక్కడ ఉండేదీ తెలియదు. నేను అడగనూ లేదు, శ్రీకాంత్ చెప్పనూ లేదు" అంది మీనాక్షి.

వనజ, పుస్తకం తెరిచి, ఏమన్నా లెటర్స్ ఉన్నయ్యా అన్నట్టు మీనాక్షి మొహంలోకి చూసింది.

ఫైల్స్ చూస్తూ రెండు లెటర్స్ డిక్టేట్ చేసి-"ఈ లెటర్స్ చాలా ముఖ్యమైనవి. ఫ్యాక్స్ చేయించండి" అన్నది మీనాక్షి.

వనజ వెంటనే తన కాబిన్‌లోకి వెళ్లి పోయింది.

**000**

అమ్మాయి సరితకి సంబంధం చూశాం. నువ్వు వెంటనే రావాలి -అని వనజకి టెలిగ్రాం ఇచ్చాడు. రామారావు టెలిగ్రాం చూసి, రెండు రోజులు శలవు పెట్టి విశాఖ వెళ్లింది వనజ.

వనజ రాక, రామారావుకి ఎంతో ఆనందం కలిగించింది. సరితకి సంబంధం కుదిరింది. తాంబూలాలు, ఇచ్చిపుచ్చుకోవటం కూడా జరిగిపోయింది.

"అమ్మా వనజా, సరిత వివాహానికి మూహూర్తం పెట్టి తెలియ చేస్తాను. వారం రోజులు ముందుగా రావాలి' అన్నాడు రామారావు. చెల్లితో.

"అలాగే అన్నయ్యా" అంది టీ సిప్ చేస్తూ. బాల్కనీలో నిలబడి, రోడ్డు మీదికి చూస్తూన్నప్పుడు ఒక ఆటో రిక్షా ధావటం కనిపించింది. వనజ దృష్టి ఆ ఆటోలో ఉన్న వ్యక్తి పై పడి, "అన్నయ్యా... ఆ ఆటోలో ఉన్న వ్యక్తి శ్రీకాంత్‌లా ఉన్నాడు" అంది

రామారావు, శ్రీకాంత్ ఎవరు, ఏమిటి అని అడిగాడు.

వనజ, శ్రీకాంత్ గురించి వివరంగా చెప్పింది.

ఆటో రిక్షా అదే వీధిలో నాలుగు ఇళ్ల తరువాత ఉన్న ఇంటి ముందు ఆగింది. రామారావుకి ఆటో నుండి దిగిన వ్యక్తి సరిగ్గా కనిపించలేదు.

"ఆ ఇల్లు లాయరు వీరారెడ్డిగారిది. మంచి పేరు కూడా ఉంది. వారు నాకు బాగా పరిచయం" అన్నాడు రామారావు.

"మా మేనేజర్ మీనాక్షికి కాబోయే భర్త. ఆయన కేసు ఏమిటో తెలియదు" అన్నది వనజ.

"అలాగా, ఇప్పుడు లాయరుగారు బిజీగా ఉంటారు. రేపు కనుక్కొంటాను."

"అలాగే, తెలుస్తే మంచిది" అన్నది వనజ, ఖాళీ కప్పుతో వంటింట్లోకి వెళ్లుతూ.

రెండు రోజుల శలవు గడిచి పోయింది. ఆదివారం విశాఖలో బయల్దేరితే, సోమవారం పొద్దున ఆఫీసుకి వెళ్లవచ్చునని ఆలోచించి వనజ, ఆదివారం వెళ్లటానికి నిశ్చయించుకొంది. ఆ విషయం గురించి తన అన్నగారితో చెప్పింది. రామారావు, తన భార్య సీతాలు సరితను కన్న తరువాత, నెల రోజులకి సన్నిపాతజ్వరంతో మరణించింది. అప్పటినుండి మరో వివాహం చేసుకోకుండా సరితను అతి గారాబంగా, పెంచుతూ కాలం గడుపుతున్నాడు. అందుకే తన చెల్లి వనజతో సంప్రదించకుండా ఏ పని చెయ్యడు.

ప్రయాణానికి ఒక రోజు ముందు విశాఖ బీచ్ రోడ్డు మీదున్న కాళికామ్మవారి దర్శనం చేసుకొంది వనజ. కాళికామ్మవారంటే వనజకి చాలా భక్తి. ఎందుచేతనో తెలియదు. ఆ చిన్న ఆలయంలో కనీసం గంటైనా గడపందే వనజ, ఆ ప్రాంగణం నుంచి బైటకు రాదు.

మరో గంటలో ప్రయాణమవుతున్న వనజ, బజారుకెళ్లి వస్తానన్న అన్నయ్య కోసం ఎదురుచూస్తూ సోఫాలో కూర్చుంది. వనజ ఆలా

చూస్తూ ఉండగా, రామారావు హాల్లోకి వచ్చి "వనజా, ఒక వింతైన వార్త" అని అన్నాడు.

"ఏమిటది? అంత వింతైన వార్త?"

"నువ్వు చెప్పిన శ్రీకాంత్ గురించి లాయరు గారిని అడిగాను. అతని పేరు శ్రీకాంత్ కాదు. వెంకటేశ్వర్లు. నువ్వు చెప్పినట్లుగా అతను చెన్నయ్‌లో 'సాఫ్ట్ వేర్' ఇంజినీరు. అతను ఒక 'మేట్రిమోనియల్' కేసులో ఇరుకొన్నాడు. అతనికి ఇంతకు మునుపే వివాహం అయిందట. అతని భార్య పేరు..." అంటూ, "జ్ఞాపకం రావటం లేదు. ఆవిడ్ని అతను వదిలేశాడు. ఆ అమ్మాయి కేసు పెట్టిందట" అన్నాడు ఎంతో ఆ ఆందోళనతో.

వనజ, రామారావు చెప్పిన కథ విని ఆశ్చర్యపోయింది. "అన్నయ్యా, నువ్వు లాయరుగారిని సరిగ్గా విచారించావా?"

"పోనీ నువ్వు మాట్లాడుతావా లాయరుగారితో? నిన్ను తీసుకెళతాను."

"అలా వద్దులే అన్నయ్యా. అతన్ని చూస్తే చాలా మంచివాడిలా కనిపిస్తాడు. అందుకే నమ్మలేకపోతున్నాను."

"ఏం చేద్దాం చెప్పు' అన్నాడు రామారావు ఏమీ తోచక.

నిముషం సేపు వనజ ఆలోచించింది. "అన్నయ్యా నాక్కూడా టైం లేదు. అరగంటలో వెళ్లాలి. ఈ విషయం చాలా రహస్యంగా ఉంచు. నేను ఫోనులో మాట్లాడతాను" అంది.

"అలానే" అని వీధిలోకెళ్లి స్టేషన్‌కి ఆటో మాట్లాడాడు.

వనజ, అనేక ఆలోచనలతో రైలెక్కింది.

**000**

సోమవారం పొద్దున ఆఫీసుకి రోజూ మాదిరిగా పది నిమిషాల ముందే చేరింది. తను వచ్చిన అయిదు నిమిసాల తరువాత మీనాక్షి వచ్చింది.

మీనాక్షి, స్వతహాగా తెల్లగా ఉండటం చేత, ఏ లేతరంగు చీరైనా బాగా సూట్ అవుతుంది. లైట్ గ్రీన్ శారీ, సన్నని ఎర్రంగు బోర్డర్ అదే, రంగు బ్లౌజ్, చిన్న వాచి, మెళ్లో సన్నని గొలుసు, చేతులకి రెండు జతల గాజులు, నుదుట నాజుగ్గా పెట్టుకొన్న ఎర్రని బొట్టు- అన్నీ మీనాక్షి అందాన్ని మరింత ఇనుమడింప చేసినయ్.

"మీనా, నువ్వు ఏ విషయంలోనూ పొరపాటు చెయ్యవు. అలాంటిది, అతన్ని అంత గుడ్డిగా ఎలా నమ్మావు?" అన్నాడు నటరాజన్. "ఇందులో అమ్మాయి తప్పు లేదు. అబద్ధాన్ని నిజమని నమ్మించిన శ్రీకాంత్‌ది-మోసం. నమ్మిన మీనాది తప్పు కాదు..." అంది వసుంధర, చెమ్మగిల్లిన మీనాక్షి కళ్లు తుడిచి దగ్గరకు తీసుకొని ఓదార్చింది.

రెండు నిమిషాల తరువాత బ్రూ కాఫీ తాగుతుంటే, వనజ, మీనాక్షి గదిలోకి ప్రవేశించింది.

వనజ, సీరియస్‌గా ఉండటం చూసి, "ఏం అంత సీరియస్‌గా ఉన్నావ్? ప్రయాణం బాగా జరిగిందా?" అని అడిగింది మీనాక్షి

"ఊ ప్రయాణం బాగానే జరిగింది. డిస్టర్బింగ్ వార్త ఒకటుంది. ఎలా చెప్పాలా అని..." అంటూ ఆగిపోయిన వనజను.

మీనా కూడా సీరియస్‌గా అంది. "ఏం పరవాలేదు. ఎలాంటి వార్తనైనా 'రిసీవ్' చేసుకొంటాను కాని అది నిజమై ఉండాలి."

"విషయం ఏమిటంటే, నేను వైజాగ్‌లో శ్రీకాంత్‌ని చూశాను. అతను మేమున్న మహారాణీ పేటలో లాయరు వీరారెడ్డిగారింటికి వచ్చాడు. మా అన్నయ్యకి వీరారెడ్డిగారు బాగా పరిచయం. వారి ద్వారా తెలుసుకొన్నది ఏమిటంటే మొదటి విషయం శ్రీకాంత్ గారి అసలు పేరు వెంకటేశ్వర్లు. ఈ పేరు మార్చుకొని ఈ ఊళ్లో సాఫ్ట్ వేర్ ఇంజనీరుగా పని చేస్తున్నాడు" అంటూ మీనాక్షి పరధ్యానంగా ఉన్నదనుకొని ఆగిపోయింది.

అప్పటికే మీనాక్షి నేత్రాలు ఎరుపెక్కినయ్. "ఆగిపోయినావేం... పూర్తిగా చెప్పు శ్రద్ధగా వింటున్నాను" అంది మీనాక్షి.

"అతనికి అంతకు మునుపే వివాహం అయిందిట. ఆవిడని శ్రీకాంత్ విడిచి పెట్టాడుట... ఆవిడ..." అని అంటూ ఉండగా...

"పేరు?" అడిగింది మీనాక్షి

"సారీ. తెలుసుకోలేదు. రెండు రోజుల్లో తెలుసుకొంటాను. శ్రీకాంత్ చేసుకొన్న, అభాగ్యురాలు, ఫ్యామిలీ కోర్టులో కేసు పెట్టిందిట" అన్నది వనజ

మీనాక్షికి, కళ్లంబడి నీళ్లు తిరిగినయ్. మొహం ఎర్రబారింది.

"మేడమ్... ప్లీజ్ రిలాక్స్ కండి..." అని వనజ బతిమాలింది.

పొంగి, పొర్లి వస్తున్న దుఃఖాన్ని దిగమింగుతూ, "వనజా నువ్వు చెప్పింది నమ్మటం చాలా కష్టం-అయినా నువ్వు చెప్పింతరువాత నమ్మకపోవటం మూర్ఖత్వం కూడా. నాకు శ్రీకాంత్ సంవత్సరం పైగా తెలుసు. ఏ రోజూ నాకు ఇంత మోసం చెయ్యగల మనిషిగా అనిపించలేదు" అన్నది మీనాక్షి.

"వనజా, నువ్వు ఏమీ అడగాలని అనుకొన్నావో అది నాకు తెలుసు. మా ఇద్దరికీ కమిట్‌మెంట్ కాలేదు. ఆ చనువు నేను ఎన్నడు ఇవ్వలేదు. వివాహం అయ్యేంతవరకు వీల్లేదని కచ్చితంగా చెప్పాను."

"థ్యాంక్ గాడ్! మీ సమస్య పరిష్కారం అవుతుందన్న నమ్మకం నాకుంది" అన్నది మీనాక్షి మొహంలోకి చూస్తూ.

వనజ, లేవబోతుంటే "వనజా, ఈ విషయాన్ని చాలా రహస్యంగా ఉంచు. తరువాత ఆలోచిద్దాం. అన్నట్లు... శ్రీకాంత్‌కి ఆవిడకి పిల్లలున్నారా?" అడిగింది మీనాక్షి.

"తెలియదు, కనుక్కుంటాను" అని వనజ వెళ్లి పోయింది.

**000**

ఆఫీసుకి రెండు రోజులు శెలవు పెట్టి తన తల్లిదండ్రులతో సంప్రదించటానికి మదురై వెళ్లింది మీనాక్షి. తండ్రి నటరాజన్, తల్లి వసుంధర, మీనాక్షి చెప్పిన కథ విని ముక్కున వేలు వేసుకొన్నారు.

"మీనా, నువ్వు ఏ విషయంలోనూ పొరపాటు చెయ్యవు. అలాంటిది, అతన్ని అంత గుడ్డిగా ఎలా నమ్మావు?" అన్నాడు నటరాజన్.

"ఇందులో అమ్మాయి తప్పు లేదు. అబద్ధాన్ని నిజమని నమ్మించిన శ్రీకాంత్‌ది-మోసం. నమ్మిన మీనాది తప్పు కాదు..." అంది వసుంధర, చెమ్మగిల్లిన మీనాక్షి కళ్లు తుడిచి దగ్గరకు తీసుకొని ఓదార్చింది.

"నువ్వు తెలివైనదానవు. బాగా ఆలోచించు. మనకి సమాజ బాధ్యతలు కూడా ఉన్నయ్యి."

నిముషం పాటు ఆలోచించి... నటరాజన్ మళ్లీ అన్నాడు, "నిన్ను నువ్వు కాపాడుకోవటం అంటే, ఆ అభాగ్యురాలి కాపురం నిలవాలి."

అవునన్నట్లు వసుంధర తల ఊపింది.

"అవునమ్మా... మీ అప్పా చాలా బాగా చెప్పారు. నిన్ను నువ్వు రక్షించుకోవటం కాదు... ఆ అమ్మాయి అమాయకురాలి కాపురం కూడా నిలపాలి" అంది మీనాక్షి తల్లి.

తన తండ్రి చెప్పిన సలహా మీనాక్షికి బాగా నచ్చింది. అలా జరుగుతేనే న్యాయం జరిగినట్లని నిర్ధారణ చేసుకుంది. తాను ఏం చెయ్యదలచిందో స్పష్టంగా ఆలోచించి-తన తండ్రితో చెప్పింది. అవసరమైనప్పుడు కబురు చేస్తే వస్తామని, వసుంధర, మీనాకు ధైర్యం చెప్పి పంపించింది.

**సశేషం**